**కథ**



# సహానుభూతి


## చల్లపల్లి స్వరూపరాణి


నాన్న చనిపోయాడు. నిరంతరం మాకోసం పలవరించే ఆయన్ని అనారోగ్యం మింగేసింది. నాన్న మా చుట్టూ పొదిగిన ఆప్యాయతల్ని, మాకోసం పడిన ఆరాటాన్ని అన్నింటినీ వొదిలిపెట్టి నిస్సహాయంగా వెళ్ళిపోయాడు.

నాన్న బండెండు కష్టానికి, అలుపెరుగని పోరాటానికి నిలువెత్తు ప్రతీక. నిజాయితీగా, గౌరవంగా బతకటానికి ఆయన జీవితమంతా పెనుగులాడాడు. నాన్న ఎప్పుడూ తన భావాలను పైకి ప్రకటించేవాడు కాదు. గుంభనంగా వుండేవాడు. తనకు బాగా సన్నిహితంగా అనిపించేవాళ్ళతో తప్ప ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడకుండా ఎప్పుడూ ఏదో ఒక పనిచేస్తూ కర్మయోగిలా వుండే నాన్న అంతరంగం గురించి మాకు తెల్సింది తక్కువ. అయితే, ఆయన ఎంత సున్నితంగా కనిపించినా తనకు నచ్చని పనిని ససేమిరా చెయ్యని మొండివాడని మాత్రం మా అందరికీ తెలుసు.

నాన్నని ఖననం చేసేటప్పుడు సమాధిల దొడ్లో కిక్కిరిసిన జనాన్ని చూసిన నేను బిత్తరపోయాను. పైకి గలగలమని మాట్లాడని మా నాన్నకు యింతమంది మిత్రులూ, పరిచయస్తులూ వున్నారా! అని ఆశ్చర్యం కలిగింది. నాన్న ఎంతో మందికి ప్రేమాస్పదుడని తెలుసుకుని ఆయన్ని మనసారా అభినందిద్దామని చాచిన నా చేతుల్ని ఆయన మిగిల్చిన శూన్యం ఎక్కిరించింది.

మా కోసం రక్తపుబొట్లు కారేట్లు శ్రమించి చిక్కిశల్యమైన నాన్న పార్థివ దేహాన్ని అక్కడ వొదిలి వస్తున్నప్పుడు చేతులారా ఆయన్ని ఒక్కణ్ణే వొదిలిపెట్టి వొచ్చినట్లు మనసంతా మెలిపెట్టింది. సమాధిల దొడ్డి నుంచి నాన్నలేని యింటికి తిరిగి రావాలనిపించలేదు. చెరువులో కాళ్ళు కడుక్కుని యింటికి వెళ్తుంటే అంతా వెలితి వెలితిగా అనిపించింది. పైకి అంతా మౌనం ఆవహించింది. మా లోపల మాత్రం ఆయన జ్ఞాపకాల తవ్విపోత మొదలయ్యింది.

నా చిన్నప్పుడు నాన్న ఎప్పుడో తప్ప కనిపించేవాడు కాదు. మేం నిద్ర లేవకముందే పనుల మీద బయటికెళ్ళి వుదయం తొమ్మిది, పది గంటలప్పుడు బయటనుంచి వచ్చి మొకం, కాళ్ళూ, చేతులు కడుక్కుని, అన్నం తిని, పొలం వెళ్ళి మళ్ళా రాత్రి చీకటి పడ్డాకగానీ వచ్చేవాడు కాదు. ఆయన యింటికొచ్చేసరికి మేము యింకా మట్టిలో ఆడుతూ కనిపిస్తే మాత్రం పిలిచి ఆయనతోపాటు స్నానం చేయించేవాడు. అరుగు దగ్గర యిత్తడి బక్కెట్‌తో నీళ్ళు పెట్టి రుద్ది రుద్ది నీళ్ళు పోసి టవల్‌ని నా వొంటికి చుట్టి కాళ్ళకు మట్టి అంటుకోకుండా నాన్న నన్ను ఎత్తి వరండాలో పెట్టడం యింకా గుర్తుంది.

నాన్న పగలంతా ఎంత కష్టపడినా సాయంత్రం యింటికొచ్చి మమ్మల్ని చూశాక తాను పడిన కష్టమంతా మర్చిపోయేవాడు. తనకి తన పిల్లలంటే ఎంత మమకారమో ఆయనచేసిన పనులు జ్ఞాపకం చేసుకొంటే అర్థమవుతుంది. ఆయన మాకూ, మా పిల్లలకి గర్భసంచి లేని తల్లి. మాకు దోమలు కుట్టి నిద్రాభంగం కాకుండా ఎప్పుడూ పైపంచెతో విసురుతూ మేలుకొని వుండే ఆయన ఫానులు వచ్చి స్పీడుగా తిరుగుతున్నా పైపంచెతో విసరడం మానలేదు. మేము పెరిగిపెద్దయ్యాక మా పిల్లల్ని కూడా కంటికి రెప్పలా చూడడం ఆయన మమకారానికి కొనసాగింపు. చంటి పిల్లలు నిద్రపోకుండా ఏడిస్తే వాళ్ళని ఎత్తుకొని రాత్రంతా పాటలు పాడుతూ అటూయిటూ తిరుగుతూ నిద్రపుచ్చేవాడు. మా అమ్మ, అక్క వాళ్ళు మాత్రం హాయిగా నిద్రపోయేవాళ్ళు. పిల్లలకు పురుటిదోషం తగలకుండా ఏవేవో నాటుమందులు, ఆకుపసర్లు తీసుకొచ్చి వేసేవాడు.

నాన్న దినానికి కార్డులు వేయించాం. ముందుగా ఆయన పుట్టి పెరిగిన వూరులో కార్డులు పంచాలని నేను తీసుకెళ్ళాను. నేను అక్కడికి చిన్నప్పుడు ఒకటి, రెండుసార్లు వెళ్ళిన జ్ఞావకం కానీ అక్కడి పరిసరాలు అంతగా గుర్తులేవు. నేను ముందుగా పెదనాన్న వాళ్ళింటికి వెళ్ళాను. పెదనాన్న నన్ను నాన్న తోబుట్టువులు, దగ్గరి బంధువులు ఒక్కొక్కరి యింటికి తీసుకెళ్ళాడు.

“మన మంత్ర కూతురు... ఆడి దినం కార్డులు తెచ్చింది” అంటూ పెదనాన్న నన్ను వాళ్ళకి పరిచయం చేస్తుంటే కొంతమంది నన్ను చూసి కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. నాన్నకి తోబుట్టువుల వరసయ్యే వాళ్ళయితే ఆపకుండా ఒకటే ఏడుపు.

“అమ్మా! యిన్నాళ్ళకి మేం గుర్తుకొచ్చామా! ఆడు బతికుండగా ఏనాడూ మిమ్మల్ని మాకు చూపించలేదు. అయ్యో! తమ్ముడా! ఎంత రోసగాడివిరా! నువ్వు...” ఎవరో ఒకామె నాన్నకు అక్క వరసవుతుందంట ఏడుపు ఆపడం లేదు... ఆమె నన్ను అక్కడినుంచి కదలనివ్వ

లేదు. నాకు కూడా ఏడుపొచ్చింది. కానీ కొత్త మనుషుల దగ్గర ఏడిస్తే బాగుండదని దుఃఖా న్ని బలవంతంగా ఆపుకున్నాను. ఆ మూడ్ నుంచి బయటికొచ్చి "పెదనాన్నా! యింకా మనవాళ్ళెవరన్నా వున్నారా?" అన్నాను.

"మీ నాన్నకు, మాకు వున్న అనుబంధం గురించి ఏం చెప్పమంటావు బేటా! మంత్ర మనిసుంటోడు నా సర్వీసులో తగల్లా. ఆడంటే మాకందుకే అంత యిది... ఆదు మమకారాల పుట్ట! మనుషులంటే ఎంత ప్రేమ... జాగ్రత్త... మాటంటే ఎంత పట్టుదల... నేను కని పెంచినోళ్ళ కెవురికీ ఈ గుణాలు అబ్బలా!" ఖాదర్ నాన్న గురించి ఆయన జ్ఞాపకాలన్నీ ఏకరువు పెట్టాడు.

"అందరూ అయిపోయారమ్మా... యిక సాయిబుల పాలెం పోదాం పద!" అన్నాడు.


మాలవల్లె నుంచి సాయిబుల పాలెం వెళ్ళడానికి పావుగంట పట్టింది.

"సాయిబులపాలెం అంటే ఖాదర్ మస్తాన్ గారు కదా!" అన్నాను.

"అవున్రా! ఆయన కుటుంబం గురించి నీకు తెల్సా! మనకి చాలా దగ్గర. మీ నాన్న కయితే యింకా సొంత తండ్రసుంటోడు... ఆయనింటికే మనం పోయేది" అన్నాడు పెదనాన్న.

ఖాదర్ మస్తాన్‌గారు, ఆయన భార్య అంటే నిజంగానే నాన్నకి సొంత తల్లిదండ్రులతో సమానం. ఆయన మా చిన్నప్పుడు యింటికి వస్తుండేవాడు. పెద్ద భారీ విగ్రహం, లాల్చీ, లుంగీ, తలపై ముఖమల్ టోపీ, దట్టంగా పెంచిన గడ్డంతో దర్పంగా గొప్పింటి ముసల్మానులా వుండేవాడు. ఆయన కాళ్ళకి రాజుల కాలంనాటి వంకీల చెప్పులు వేసుకునేవాడు. మా వూర్లో అలాంటి ముస్లింలని నేనెప్పుడూ చూడ లేదు. ఖాదర్ మస్తాన్‌గారన్నా, ఆయన రూపమన్నా మాకు వింతగా వుండడమే కాదు ఆయన అపుడపుడు మా యింటికి రావడాన్ని గొప్ప గా భావించేవాళ్ళం. ఆయన మాయింటికొస్తుంటే దారి పొడవునా జనం ఆయన వైపే ఆగి ఆగి చూసేవాళ్ళు. ఆయన సగం వుర్దూలో, సగం తెలుగులో మాట్లాడేవాడు. ఆయన మాటలు నాన్నకి బాగా అలవాటు. నాన్న ఆయనతో దాదాపు వుర్దూలోనే మాట్లాడేవాడు.

ఖాదర్ మస్తాన్‌గారి భార్య బూబమ్మ పెద్ద పూలపూల లంగా వేసు కొని, మొగవాళ్ళ షర్టులాంటి పొడవాటి జాకెట్, ఓణీ వేసుకొనేది. తలకు గుడ్డ, చెవులకు పెద్ద రింగులు, కాళ్ళకు కడియాలు పెట్టుకుని పాతతరం ముస్లిం స్త్రీలకు ప్రతిరూపంలా వుండేది. ఆమె కూడా అపు డపుడు మా యింటికి వస్తుండేది. ఆమె మాకు సేమ్యాలు, రకరకాల పిండివంటలు చేసుకొచ్చేది. రంజాన్ పండగొచ్చిందంటే సేమ్యా పాయ సం, బిర్యానీ పంపేది. నాన్న ఎప్పుడన్నా వాళ్ళింటికి తీసు కెళ్తే మాకు గవున్లు కుట్టించేది. ఖాదర్ కుటుంబం వున్నంతలో జల్సాగా, బోళాగా వుండేది.



ఖాదర్ మస్తాన్‌కు, ఆయన భార్యకు గంపెడు సంతానం వున్నా వాళ్ళు నాన్నని ఎంతో ప్రేమించేవాళ్ళు. "మంత్ర మాకు అల్లా యిచ్చిన బిడ్డ" అని చెప్పేవాళ్ళు. నాన్నకి కూడా వాళ్ళ పట్ల అదే రకమైన మమకారం వుండేది.

నేను, పెదనాన్న ఖాదర్ గారింటివైపు వెళ్ళా ము. పాతకాలపు పెద్ద పెంకుటిల్లు... బతికి చెడిన యిల్లని చూడగానే తెలుస్తుంది. ఆ యింటి చుట్టూ చిన్న చిన్న యిళ్ళు వేసుకుని ఆయన కొడుకులు వుంటున్నారు. వాళ్ళంతా మిలట్రీలో సైనికులుగానూ, డ్రైవర్లుగాను, మెకానిక్‌లుగానూ స్థిరపడ్డారు. నేను, పెదనాన్న అక్కడికెళ్ళడం చూసి ఎవరో కొత్త వాళ్ళు అన్నట్టు ఖాదర్ కోడళ్ళు, పిల్లలు బయటికొచ్చి మమ్మల్ని వింత గా చూశారు. ఆడవాళ్ళయితే నన్ను పట్టి పట్టి చూడడం ( ప్రారంభించారు. యింటికెళ్ళగానే పెదనాన్న "అమ్మా!" అని పెద్దగా పిలిచాడు. బూబమ్మ గబాల్న బయటి కొచ్చింది. ఆమెకు బాగా ముసలితనం వచ్చి నట్టుంది. ఆమె ఆకారంలో మునుపటి తళుకు లు, మెరుపులు లేవు. సాదాసీదాగా ముతక చీర కట్టుకుని వుంది.

ఆమె కళ్ళకడ్డంగా చెయ్యి పెట్టుకుని "ఎవ రు నాయనా" అంది.

"నేనమ్మా! కోటయ్యని... చిన్నబ్బాయి కొడుకుని. ఈ అమ్మాయి మా మంత్ర కూతురు. మావోడు మొన్న చచ్చిపోయేడు కదా! దినం కబురు తెచ్చింది" పెద్దగా చెప్పా డు పెదనాన్న.

బూబమ్మ పెద్దగా ఏడవడం మొదలు పెట్టింది. "అయ్యో అల్లా! మా మంత్రని అపుడే తీసుకెళ్ళకపోతే పండు వృద్ధులం వున్నాం మమ్మల్ని తీసుకెళ్ళకపోయావా! బగమంతుడా!" అని వెక్కి వెక్కి ఏడుస్తూనే నాకు కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు తెచ్చింది. మంచం వేసి కూర్చోపెట్టినా చేతులూ కాళ్ళూ నవరిస్తూ ఏవేవో జ్ఞాపకం చేసు కుని ఏడుస్తుంది.

"మీ దాదా(తాత) పరిస్థితి అంతంత మాత్రంగానే వుంది. బాగా వయస్సయ్యింది. పూర్తిగా మంచంలోనే వుంటున్నాడు. మొన్న మీ నాన్న పోయిన రోజు బాగా జ్వరంలో వుండి పిలిస్తే పలకలేనంత నీర్సంగా వుండాడు. చావు కబురు తెలవదు. కొడుకులు వచ్చేరు చూశారా?" అంది.

"నేను గుర్తుపట్టలేదు దాదీమా! ఎవరో అమ్మని పలకరించి "ఆపా" అని ఆమె చేతులు పట్టుకుని ఏడుస్తున్నారు. వాళ్ళేననుకుంటాను" చెప్పాను.

ఖాదర్ లోపల మంచంలో పడుకుని వున్నాడు. బూబమ్మ నన్ను ఆయన దగ్గరికి తీసుకెళ్తూ "నాన్న విషయం నిదానంగా చెప్పు" అంది చిన్నగా.

ఖాదర్ శరీరం వృద్ధాప్యంతో బాగా కృశించిపోయి వుంది. పోషణ కూడా సరిగా లేనట్టు కనిపించాడు. సంపాదించిన ఆస్తులు కరిగి పోవటంతో యిల్లు గడవడమే కష్టంగా వుంది. ఆయన కొడుకులు కూడా చాలీచాలని సంపాదనతో అరకొర జీవితాన్ని నెట్టుకొస్తున్నారు.

"యిదిగో! నిన్నే! మన మంత్ర లేడూ! ఆళ్ళమ్మాయి వచ్చింది చూడు!" అంటూ పెద్దగా పిలుస్తూ నా చేతిని ఆయనకి అందించింది. ఆయన నెమ్మదిగా కదుల్తూ "కౌన్... కౌన్..." అన్నాడు. ఆమె మళ్ళీ చెప్పింది. నేను ఆయన పడుకుని వున్న మంచంపైన జరిగి కూర్చున్నాను.

ఖాదర్ చేతులు చల్లగా మంచులా వున్నా యి. ఆయన కళ్ళు పెద్దగా చేసి నన్ను జాగ్రత్త గా చూసి కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

"బేటా! ఎప్పుడో మీరంతా చిన్నగా వున్నప్పు డు చూశాను. ఎంత పెద్దదానివయ్యావు.. ఏం చదువుకున్నావు..." అడిగాడు.

"నేను క్లుప్తంగా నా వివరాలు చెప్పాను.

"మీ నాన్నకు, మాకు వున్న అనుబంధం గురించి ఏం చెప్పమంటావు బేటా! మంత్ర మనిసుంటోడు నా సర్వీ సులో తగల్లా. ఆడంటే మాకందు కే అంత యిది... ఆదు మమకా రాల పుట్ట! మనుషులంటే ఎంత ప్రేమ... జాగ్రత్త... మాటంటే ఎంత పట్టుదల... నేను కని పెంచినోళ్ళ కెవురికీ ఈ గుణాలు అబ్బలా!" ఖాదర్ నాన్న గురించి ఆయన జ్ఞాపకాలన్నీ ఏకరువు పెట్టాడు.

"మంత్రకి ఆత్మగౌరవం ఎక్కువ... ఎవరితోనూ మాట పడదు.

## ఆపరేషన్

"గుండె ఆపరేషన్ అయ్యాక ఇప్పుడు మీకు ఎలా వుంది?" అడిగాడు సోమశేఖరాన్ని డాక్టర్.

"బాగానే వుంది డాక్టర్. కానీ ఆపరేషన్‌కు ముందు నాకు ఒక గుండె ఉన్నట్టుగానే ఉంది. ఆపరేషన్ అయ్యాక రెండు గుండెలు వున్నట్టుగా అనిపిస్తోంది."

"అదేమిటి?"

"నా గుండె రెండు చోట్ల కొట్టుకొంటోంది"

"థాంక్స్ య్యా! నా రిస్ట్‌వాచీ ఎక్కడ మర్చిపోయానో గుర్తుచేశావు" ఆనందంగా అన్నాడు డాక్టర్.



ఆళ్ళ నాన్న అంటే మీ తాతా నేనూ బాగా దోస్తులం. ఆళ్ళ నాన్నకి ఈడంటే గురి ఎక్కువ. పొలంలో మొదటి దుక్కి దున్నాలన్నా, నారు పొయ్యాలన్నా, బండి తోలాలన్నా అన్నిటికీ ఈడ్నే పిలిచేవాడు. అది చూసి యితరులకు కడుపుమంట. ఆడు పాట పాడితే ఎంత కమ్మగా వుండేదో! సాయంత్రం అయిందంటే ఆళ్ళ నాన్నా, నేనూ ఆడ్ని కూసో బెట్టుకుని పాడించుకునేవోళ్ళం".

"యిక్కడ ముస్లిం, మాల, మాదిగల జనాభా ఎక్కువ. అగ్రవర్ణాల వాళ్ళు తక్కువ. అయినా భూములు, డబ్బు అంతా ఆళ్ళ దగ్గరే పోగయ్యింది కాబట్టి ఆళ్ళదే హవా... యింత మందిమి వున్నా ఆళ్ళు మా అందరినీ పురుగుల కింద చూసేవోళ్ళు. మాలపల్లెలో మీ తాత చిన్నబ్బాయి, సాయిబుల పాలెంలో మేము కాస్త పొలం, పుట్ర వున్నోళ్ళం. మాల మాదిగలంతా వాళ్ళ దొరతనం కింద పాలేర్లుగా దాస్యం చేసినా మేము మాత్రం ఆళ్ళని లెక్క చేసేవాళ్ళం కాదు. అప్పట్లో కమ్మోళ్ళు వాడలోకొస్తే మా వాళ్ళంతా మంచాలు దిగి పక్కనే నిలబడాలి. ఆళ్ళెదురుగా చెప్పులేసుకుని తిరగకూడదు. ఆడోళ్ళు యితే ఆళ్ళ కింద యింకా వొదిగి వొదిగి వుండాలి. ఆళ్ళు 'ఒరే' 'ఒసే' అంటే నోర్మూసుకుని గమ్మున పడివుండాలి." ఖాదర్ చెబుతుంటే మా యింట్లో వున్న పొలం దస్తావేజుల భాష జ్ఞాపకమొచ్చింది. అప్పట్లో మా తాత శెట్టిగారి పొలం కొన్నప్పుడు రాయించు కున్న దస్తావేజుల్లో మా తాత పేరు 'చిన్నబ్బిగాడు' అని రాసి వుంది.

"దాదా! నాన్న చనిపోయాడు. ఐదో రోజు అయ్యింది... మీకు కబురు పంపాము. మీరు బాగా నీరసంగా వుండి రాలేకపోయారని దాదీమా చెప్పింది... వొచ్చే ఆదివారం నాన్న దినం... అక్కడే సమాధి కూడా కట్టిస్తున్నాం... ఈసారి మీరు రాగలిగితే తప్పకుండా రండి! అమ్మ కూడా మరీ మరీ చెప్పమంది..."



"మీ తాతకి అంతగా తెలియదు. ఆయనకి కమ్మోళ్ళు పొలం అమ్మినట్టే అమ్మి ఆయన దగ్గర సొమ్ము తీసుకుని మళ్ళీ ఆ పొలాన్ని ఆక్రమించు కున్నారు. మీ తాతకి చదువు లేదు. తెలివిలేదు. ఎక్కడ ఏలుముద్ర ఎయ్యమంటే అక్కడ ఏసేసేడు. నేను ఈ వ్యవహారంలో సాక్షిని. మీ తాతా, మీ నాన్నా, పెదనాన్నలు వెళ్ళి ఆళ్ళని గట్టిగా అడిగితే "మాపొలం కొనేంతటి మొనగాళ్ళయ్యార్రా మీరు!" అని తగువు పెట్టుకున్నారు.సాక్షిని కదా! అని నేను వెళ్ళి మాట్లాడితే నా మాటని లెక్కచెయ్యలేదు. మాటా మాటా పెరిగింది. కర్రలిరిగినాయి. పోలీసు కేసు కూడా అయినంది. కమ్మోళ్ళు రాజీకొచ్చి సెంటో, కుంటో రాసి యిస్తాం తగువులొద్దు అంటే మీ నాన్న వినలేదు.మీ తాత, పెదనాన్నలందరూ పెద్దింటోళ్ళతో తగాదా ఎందుకని రాజీకి వొప్పుకున్నారు కానీ మీ నాన్న ఒప్పుకోలేదు. నా మనసు కూడా అంగీకరించలేదు.ఆ గొడవ చానాళ్ళు నడిచింది. అసలు ఆళ్ళ జులుంని ఎందుకు భరించాలి.ఆళ్ళకన్నా మనం ఎందులో తక్కువ అని మీ నాన్న ఆళ్ళ కొమ్ములమీద కొట్టినట్టు మాట్లాడే వోడు. మీ పెదనాన్నలు వూరి దొరతనం కింద తలవొంచి వున్న పొలం పుట్ర సరిగ్గా సాగుచెయ్యలేక తిరిగి ఆళ్ళ కాళ్ళకిందే పాలేర్లుగా కుదిరారు. తర్వాత మీ తాత, నాయనమ్మ చచ్చిపోయారు. మీ నాన్నకి యిక్కడి రాజకీయాలు, కుమ్ములాటలంటే గిట్టక ఆ వూరు వెళ్ళాడు. ఆ వెన్నెముకలేని అన్నదమ్ములంటే మంత్రికి చికాకు. ఇక్కడ పెళ్ళిళ్ళు, పేరంటాలు జరిగినపుడు ఆడు, మీ అమ్మ, చుట్టంచూపుగా రావడం, పోవడమే! కానీ ఆడు ఎక్కడున్నా మమ్మల్ని మరిచిపోలేదు. మీ నాన్న నారు పొయ్యడానికి ఈ వూరు వొచ్చినపుడు భోజనానికి యిక్కడికే వొచ్చేవోడు. ఆళ్ళన్నదమ్ముల దగ్గరికి వెళ్ళేవోడుకాదు. మా బూబమ్మంటే ఆడికి చెప్పలేనంత యిష్టం. ఆమె కూడా ఆడెప్పుడొస్తాడా అని కళ్ళల్లో వొత్తులు పెట్టుకుని చూసేది".

"దాదా! యిప్పుడు వూరి దొరలు, మీరు ఎలాగుంటున్నారు? పరిస్థితి యిదివరకటికంటే మారిందా!" అడిగాను.

"ఈ దొరలు మమ్మల్నెపుడూ దేశద్రోహుల కిందనే జమకడ్తారు. ఈమధ్య అది ఎక్కువైంది. ఎక్కడ ఏ గొడవ జరిగినా సాయిబుల్నే అనుమానంగా చూస్తారు. ఆళ్ళకేదో దేశభక్తి పొంగుతున్నట్టు. ఆ మాటకొస్తే పేరుకు పెళ్ళాం, బిడ్డల పోషణకే గానీ ప్రాణాలకు తెగించి మిలట్రీకెళ్తుంది ఎవరు? మా సాయిబులూ, మా మాలోళ్ళేకదా! బేటా! చదువుకున్నదానివి నువ్వు చెప్పు! ఈళ్ళు రకరకాల కాంట్రాక్టులు, డీలర్‌షిప్పులు కొట్టేసి కడుపులో చల్ల కదలకుండా సంపాయించు కుంటుంటే మనోళ్ళు కడుపు కూటికోసం సైన్యంలో చేరి ప్రాణాలను కూడా లెక్క చెయ్యకుండా పోరాడుతున్నారు. ఇన్నాళ్ళు మీరు, మేము ఆళ్ళకింద బానిసల్లా పడి వున్నన్నాళ్ళు ఆళ్ళ మాటలు సాగినాయి. యిపుడు అందరూ చదువుకొని ప్రపంచజ్ఞానం పెంచుకుని నిటారుగా నడుస్తుంటే ఈళ్ళకి కడుపుమంట. చీటికీ మాటికీ మా పిలకాయల్ని కవ్విస్తున్నారు. ఆడబిడ్డల్ని బయటికి పంపాలంటే భయమవుతుంది. మేం మనుషులుగా బతకడానికి మొదటినుంచీ వూరుతో పెనుగులాడుతూనే వున్నాం. ఏందో బేటా! మీవి, మావి పరాయి బతుకులు. మన నేలమీద మనం నిలబడి స్వేచ్ఛగాగాలి పీల్చు కోవడానికి లేదు.ఈ పరాయితనం ఎన్నాళ్ళో యింక. అక్కడ ఆడ్ని ఎవరితోనూ గొడవ పడమాకమను! కడజాతిలో పుట్టినందుకు మనకీ తిప్పలు తప్పవు" ఖాదర్ తనలో తానే గొణుక్కుంటున్నాడు. ఖాదర్ మళ్ళీ తేరుకుని "ఈమధ్య మీ నాన్నకి వొంట్లో బాగుండలేదని తెల్సింది. వొచ్చి చూసి వద్దామంటే నాకున్న శక్తి చాలడం లేదు. ఎట్టున్నాడు బేటా! మా మంత్రని చూసి చానాళ్ళయ్యింది. ఆడిమాటకోసం మొకం వాచినట్టయ్యింది. మొన్న బాగా జ్వరం తగిలింది. అదే ఆఖరనుకున్నా! ఆడ్ని చూట్టానికే ఈ కట్టె యిట్టా కొట్టుకుంటుందేమో!" ఖాదర్ బోరున ఏడ్చాడు.

ఖాదర్ అంతగా ప్రేమించే నాన్న యిక లేడని ఆ పండుటాకుకు చెప్పాలంటే ప్రాణమొప్పలేదు. కానీ తప్పలేదు.

"ఏం బేటా! మా వూరు సంగతులు నాకు నేను తవ్విపోసుకుంటుంటే నాన్న సంగతి ఒక్కటీ చెప్పవు? ఆడెప్పుడొస్తాడంట నన్ను చూట్టానికి..." సూటిగా అడిగాడు ఖాదర్.

"దాదా! నాన్న చనిపోయాడు. ఐదో రోజు అయ్యింది... మీకు కబురు పంపాము. మీరు బాగా నీరసంగా వుండి రాలేకపోయారని దాదీమా చెప్పింది...వొచ్చే ఆదివారం నాన్న దినం... అక్కడే సమాధి కూడా కట్టిస్తున్నాం... ఈసారి మీరు రాగలిగితే తప్పకుండా రండి! అమ్మ కూడా మరీ మరీ చెప్పమంది..." అతి కష్టం మీద చెప్పాను. నా మాటలు నాకే సరిగా వినిపించడం లేదు... ఎక్కడో బిలంలోంచి వస్తున్నట్టున్నాయి. నేను జరిగిన విషయం సరిగా చెప్పానో లేదో సరిచూసుకుండగానే అప్పటివరకు నా చేతుల్ని పట్టుకుని వున్న ఖాదర్ చల్లని చేతులు అలాగే బిగుసుకున్నాయి.